# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 25-2-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 180 పేజీలు: 4 వెల: రూ.1/-


## హక్కులు తెలుసుకోండి....బాధ్యతలు నెరవేర్చండి...

సంగారెడ్డి ఫిబ్రవరి 24(నేటినిజం ప్రతినిది): సంగారెడ్డి మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఆర్థిక మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డులోని నారయణ రెడ్డి కాలనీని సందర్శించారు. వీధి వీధి తిరుగుతూ... కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలను చెత్త బండి వస్తూందా లేదా అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రోజు విడిచి రోజు వస్తోందని... మహిళలు చెప్పడంతో... మంత్రి హరీశ్ రావు...మున్సిపల్ కమిషనర్ ను పిలిచి చెత్త సేకరణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాలనీలో కరెంటు సమస్యలు ప్రస్తావించడంతో విద్యుత్ శాఖ అధికారులను పిలిచి కాలనీ వాసుల ముందే సమస్యల పరిష్కారనికి కృషి చేయాలని చెప్పారు. 12 ఇళ్ల మీది నుంచి కరెంటు వైర్లు వెళుతున్నాయని ప్రమాదకరంగా ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్య పరిష్కారించాలని సూచించారు.ఓ ఇంటి ముందు డ్రైన్లో ప్లాస్టిక్ వ్యర్థాలను చూసిన మంత్రి ఆఇంటి మహిళను పిలిచి ఇలా ప్లాస్టిక్ వేయద్దని, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలని, చెత్త సేకరించే వాహనం వచ్చాక ఇవ్వాలని సూచించారు. తమకు గ్యాస్ సిలిండర్లు లేవని కొందరు మహిళలు చెప్పడంతో ఆర్డీవోను పిలిచి అర్హులైన అందరికీ సిలండర్లు వచ్చేలా చూడాలని మంత్రి హరీశ్ రావు చెప్పారు. మరి కొందరు మహిళలు రేషన్ షాపు డీలర్ రేషన్ సరిగా ఇవ్వడం లేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. తమను ఇష్టారీతిన దూషిస్తూ మాట్లాడుతున్నారని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారత్ గడ్డపై దిగిన అమెరికా దిగ్గజం

### అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దంపతులకు ఘనస్వాగతం
### రోడ్డుకు ఇరువైపులా లక్షలాది జనం సాదరస్వాగతం
### అమెరికా, భారత్ జెండాలు ఊపుతూ ప్రజల స్వాగతాంజలి
### గుజరాతీ జానపద కళాకారులు అపూర్వ ప్రదర్శన
### తొలుత సబర్మతి ఆశ్రమం చేరిక...గాంధీ గురించి ఆరా
### చరకా వడికి స్మృతులను నెమరేసుకున్న ట్రంప్

అహ్మదాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): అగ్రరాజ్యాధిపతి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ గ్రంపం భారత్ గడ్డపై కాలుమోపారు. ప్రత్యేక విమానంలో భార్య మెలానియా,ఉన్నతస్థాయి బృందంతో గుజరాత్ సబర్మతీ తీరంలో అడుగిడిన వెంటనే ఘన స్వాగతం లభించింది. అహ్మదాబాద్‌లో అడుగిడిన ట్రంప్ ఫ్యామిలీకి అపూర్వస్వాగతం లభించింది..రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. విమానం దిగగానే ట్రంప్ దంపతులకు మోదీ ఘనస్వాగతం పలికారు. ట్రంప్‌ను ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. మెలానియా ట్రంప్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చి స్వాగతం పలికారు. ఆ తర్వాత రెడ్‌కార్పెట్‌పై ట్రంప్ దంపతులు, మోదీ నడుస్తున్న సమయంలో గుజరాతీ జానపద కళాకారులు అపూర్వ స్వాగతం పలికారు. గతంలో కూడా మోదీ పలు దేశాల అధ్యక్షులను హత్తుకుని వెల్‌కమ్ చెప్పారు. ఇతరులకు ఆలింగనంతో స్వాగతం చెప్పడం భారతీయుల ఆనవాయితీ. ఈ ఆనవాయితీని మోదీ కొనసాగిస్తున్నారు. ఇతర దేశాల నుంచి ఇండియాకు వచ్చిన అధ్యక్షులకైనా.. లేదా మోదీ ఇతర దేశాలకు వెళ్లినా అక్కడి అధ్యక్షులకు ఆలింగనంతో స్వాగతం పలుకుతారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ ఎయిర్ పోర్టు నుంచి ర్యాలీగా బయల్దేరిన ట్రంప్ దంపతులకు అడుగడుగున గుజరాతీ సంస్కృతి సంప్రదాయాలతో లక్షలాది మంది అమెరికా, భారతీయ జెండాలు ఊపుతూ స్వాగతం పలికారు. మేళతాళాలు, సంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. దారిపొడవునా 23కిలోమీటర్లు సాగిన ర్యాలీలో మొదట ట్రంప్ బృందంద సబర్మతి ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ 15నిమిషాలు గడిపిన ఆయన అనంతరం మొతేరా స్టేడియానికి ర్యాలీగా చేరుకున్నారు. మొత్తానికి ట్రంప్ రాకతో అహ్మదాబాద్‌లో పండగ వాతావరణం నెలకొంది. డెబ్బై లక్షల మంది జనం స్వాగతం పలుకుతారని డోనాల్డ్ ట్రంప్ తన పర్యటనకు ముందు కామెంట్ చేశారు. దాంతో ట్రంప్ పర్యటన ఆసక్తికరంగా మారింది. అహ్మదాబాద్‌లో జరిగే రోడ్డు షోకు భారీ సంఖ్యలో జనం వస్తారని మోదీనే తనకు చెప్పిన్నట్లు ట్రంప్ అన్నారు. అయితే సోమవారం ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న ట్రంప్‌కు.. ఘన స్వాగతం లభించింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిర్‌పోర్ట్ నుంచి సబర్మతి ఆశ్రమం, ఆ తర్వాత ఆశ్రమం నుంచి మొతెరా స్టేడియం వరకు లక్షలాది మంది జననీరాజనం పలికారు. అన్ని వీధుల్లోనూ నమస్తే ట్రంప్ అంటూ నినాదాలు హోరెత్తాయి. రోడ్డు వెంట వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

అలాగే సబర్మతీ ఆశ్రమం చేరుకోగానే అక్కడ ఘన స్వాగతం లభించింది. ప్రధాని మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాని ట్రంప్ దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఆయన మెలనియాతో కలిసి నేరుగా రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక కాన్వాయ్‌లో సబర్మతీ ఆశ్రమానికి చేరుకున్నారు. అనంతరం ఆశ్రమంలో గాంధీ చిత్రపటానికి నూలు మాలవేశారు. ఆశ్రమం అంతా కలియతిరిగి అక్కడి విశిష్టతను తెలుసుకున్నారు. ట్రంప్ దంపతులు గాంధీ చరఖా తిప్పి నూలు వడికారు. ఆశ్రమ నిర్వాహకులు, ప్రధాని మోదీ గాంధీ ఉపయోగించిన చరఖా పనితీరును వివరించారు. ఈ క్రమంలో వారు నేలపై కూర్చోవడం విశేషం. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న చెడు వినకూడదు, చెడు మాట్లాడకూడదు, చెడు చూడకూడదు అన్న మూడు కోతుల సందేశాత్మక విగ్రహాలను మోదీ వారికి చూపించారు. వాటి వెనుక ఉన్న సందేశాన్ని వివరించారు. తర్వాత సందర్శకుల పుస్తకంలో ట్రంప్, మెలనియా తమ సందేశాలను రాసి సంతకం చేశారు. ఈ పర్యటన ద్వారా గాంధీజీ జీవితాన్ని తెలుసుకునే అవకాశం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ట్రంప్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. 'గొప్ప స్నేహితుడైన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఇదో అద్భుతమైన సందర్శన అని ఇక్కడి సందర్శకుల పుస్తకంలో ట్రంప్ రాసుకొచ్చారు. సబర్మతి ఆశ్రమంలో వస్తువులను ట్రంప్ మెలానియా దంపతులు ఆసక్తిగా తిలకించారు. సబర్మతి ఆశ్రమంలో ప్రతి గదినీ దగ్గరుండి చూపించిన మోదీ.... గాంధీజీ వినియోగించిన నూలు వడికే రాట్నం దగ్గర ఎక్కువ సమయం గడిపారు. నూలు వడికే రాట్నం దగ్గర కూర్చొని ఎలా నూలు వడుకుతారో పరిశీలించారు. రాట్నాన్ని తిప్పుతూ నూలు వడికే ప్రయత్నం చేశారు. మెలానియా అయితే, రాట్నాని తిప్పుతూ సంతోషానికి గురైంది. అనంతరం, ఎలా నూలు వడకాలో... ట్రంప్ అండ్ మెలానియాకు అక్కడున్న సబర్మతి సిబ్బంది చేసి చూపించారు

### షూ విప్పి సబర్మతి ఆశ్రమంలోకి

తొలుత సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. ముందుగా ఆశ్రమంలోకి వెళ్లేముందు ట్రంప్, మెలానియా, మోదీ షూ విడిచి లోపలికి వెళ్లారు. ఆశ్రమ నిర్వాహకులు అందించిన పూల మాలను తీసుకొని ట్రంప్, మోదీ.. గాంధీ చిత్రపటానికి అలంకరించారు. అనంతరం అక్కడ మహాత్మా గాంధీ వాడిన చరకా యంత్రాన్ని తిప్పారు. మెలానియా చరకా యంత్రాన్ని తిప్పుతుంటే ట్రంప్ ఆ యంత్రాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం అక్కడ చోటుచేసుకుంది. ట్రంప్ జీవితాన్ని గమనించిన వారికి ఇదొక ఆశ్చర్యకర సన్నివేశమే. ఎందుకంటే.. ట్రంప్ ఎప్పుడూ నేలపై కూర్చున్న సందర్భాలు లేవు. ఆయనకు ఆ అవసరం కూడా లేదు. ఆదేశం ఇవ్వడమే తరువాయి.. ఆయన కోసం సోఫాలు, కుర్చీలు అక్కడ వాలిపోతాయి. కానీ.. సబర్మతి ఆశ్రమంలో ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, మోదీ కలిసి నేలపై కూర్చోవడం విశేషం. ఈ సన్నివేశం అక్కడున్న అధికారులను, మీడియా ప్రతినిధులను, రాజకీయ ప్రముఖులను ఆశ్చర్యానికి గురిచేసింది. ట్రంప్ నేలపై కూర్చున్నారంటూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఈ సన్నివేశాలు ఇంట్రెస్టింగ్ అనిపించాయి. అనంతరం ట్రంప్, మెలానియా కలిసి సబర్మతి ఆశ్రమంలో కలిగిన అనుభూతిని విజిటర్స్ బుక్‌లో వివరిస్తూ సంతకాలు చేశారు.

### గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం.. గుజరాతీ సాంప్రదాయ కళానృత్యాలతో ఊగిపోయింది. ట్రంప్‌కు ఆహ్వానం పలికేందుకు అక్కడ భారీ ఏర్పాట్లను చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం దిగగానే.. స్టేడియాన్ని కళాకారులు చుట్టుకున్నారు. విమానం నుంచి దిగిన ట్రంప్ దంపతులకు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. అతిథికి అద్భుత స్వాగతం లభించింది. గుజరాతీయ సాంప్రదాయంలో.. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆహ్వానం పలికారు. సన్నాయి, డోలు వాయిద్యాలు వాయిస్తూ.. కళాకారులు డ్యాన్స్ చేశారు. ట్రంప్ దంపతులను మోదీ.. అధ్యక్షుడి బీస్ట్ కారులో ఎక్కించారు.





అహ్మదాబాద్ విమానాశ్రయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న మోదీ







సబర్మతి ఆశ్రమంలో చరఖాను వడికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్. చిత్రంలో మెలెనియా ట్రంపం, ప్రధాని మోదీ ఉన్నారు.

## భారత్‌తో 3 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం : డోనాల్డ్ ట్రంప్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: అమెరికా వద్ద భారత్.. హెలికాప్టర్లు కొనుగోలు చేయనున్నది. మూడు బిలియన్ల డాలర్ల రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇవాళ మొతేరా స్టేడియంలో మాట్లాడుతూ.. ఇండియాను అమెరికా ప్రేమిస్తోందని ట్రంప్ అన్నారు. భారత్‌ను అమెరికా ప్రేమిస్తుందన్న విషయాన్ని చెప్పేందుకు మెలానియా, నేను 8వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చినట్లు ట్రంప్ చెప్పారు. మొతేరా స్టేడియం అద్భుతంగా ఉందన్నారు. తనకు వెల్కమ్ పలికిన తీరు పట్ల థ్యాంక్స్ చెప్పారు. ఈ ఆతిథ్యాన్ని తన కుటుంబం ఎప్పటికీ మరిచిపోదన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి రోడ్ షోలను చూడలేదన్నారు. ప్రధాని మోదీ.. మీరు గుజరాత్‌కు మాత్రమే గర్వకారణం కాదు అని, కఠోర శ్రమకు మీరు ఉదాహరణగా నిలుస్తారని మోదీని కొనియాడారు. ఈ నగరంలోనే టీ అమ్మిన వ్యక్తి.. ఈ దేశాన్ని ఏలుతున్న తీరు అద్భుతం అన్నారు. భారత్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ.. బాలీవుడ్ సినిమాలు, భాంగ్రా నృత్యాలు, క్లాసిక్ సినిమాలైన డీడీఎల్, షోలేలను ఆయన గుర్తు చేశారు. క్రికెటర్లు సచిన్, విరాట్ కోహ్లీలను భారతీయులు ఆదరిస్తున్న తీరును కూడా ట్రంప్ కొనియాడారు. మోదీని ప్రతి ఒక్కరూ ప్రేమిస్తారని, కానీ ఆయన చాలా టఫ్ వ్యక్తి అని ట్రంప్ అన్నారు.



### సచిన్, కోహ్లీలను గుర్తు చేసిన ట్రంప్

మొతెరా స్టేడియంలో నిర్వహించిన నమస్తే ట్రంప్ కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. ట్రంప్ తన ప్రసంగంలో భారత్‌కు చెందిన చాలా అంశాలను తన ప్రసంగంలో ప్రస్తావించారు. భారత సినిమాలు, క్రికెట్, సైన్యం, చంద్రయాన్ 2, మహాత్మా గాంధీ, వివేకానాంద, సర్దార్ పటేల్, ఉగ్రవాదం తదితర అంశాలపై మాట్లాడారు. భారతీయ సినిమాలు డీడీఎల్, షోలే గ్రేట్ అని చెప్పిన ట్రంప్ భారతీయ హోళీ, దీపావళి పండుగలను ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంలో నమస్తే ట్రంప్ ఈవెంట్‌లో పాల్గొనడం తన అదృష్టమని ట్రంప్ పేర్కొన్నారు. టీమ్‌ఇండియా క్రికెట్ గురించి కూడా మాట్లాడారు. దిగ్గజ మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ లాంటి అద్భుతమైన ఆటగాళ్లు భారత్‌లో ఉన్నారని కొనియాడారు. ఎంతో మంది గొప్ప క్రికెటర్లను ఇక్కడి ప్రజలు ఆరాధిస్తున్నారు అని ట్రంప్ వివరించారు. మొతెరా స్టేడియం నవ చరిత్రకు వేదిక అని ప్రధాని మోదీ అన్నారు. బీసీసీఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, కార్యదర్శి జైషా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ట్రంప్‌ను మొగాంబాతో పోల్చిన అధీర్ రంజన్


న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను మొగాంబోతో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరీ పోల్చారు. మొగాంబోను సంతోషపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదని అధిర్ విమర్శలు చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి కోట్లాది రూపాయాలను ఖర్చు చేయడం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ట్రంప్ వస్తున్నారని.. మురికవాడల్లో ఉన్న వారిని ఎందుకు వెళ్లగొడుతున్నారని ప్రశ్నించారు. ఇది సరైన ప్రవర్తనేనా అని ఆయన అన్నారు. మొగాంబోను సంతోష పెట్టేందుకు ఇవన్నీ అవసరమా అని అధిర్ అన్నారు. మిస్టర్ ఇండియా సినిమాలో విలన్ పాత్ర పేరు మొగాంబో. ఆ పాత్రను అమిరిష్ పురి పోషించాడు. ప్రపంచంలోనే అతి పెద్ద స్టేడియంగా కీర్తి గాంచిన మొతెరా స్టేడియంలో సుమారు 3 గంటల పాటు ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కైలాష్ ఖేర్ నేతృత్వంలోని కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిగాయి.

### చరిత్రలో నేటినిజం



కం॥ అజ్ఞాత వేతుండుగ-స
ర్వజ్ఞతలో చిత్రసీమ లవారులపైనన్
విజ్ఞతలో విహరించెడి
ప్రజ్ఞానిధి యగుచు 'దివ్యభారతి' వెలిగెన్ !!

(ఫిబ్రవరి 25 దివ్యభారతి జయంతి..)



–రాధశ్రీ
సెల్: 9494481210

# మార్మోగిన నమస్తే ట్రంప్ నినాదం

### మొతెరా స్టేడియంలో ట్రంప్‌కు ఘనంగా స్వాగతం
### మొతెరా స్టేడియంలో కొత్త చరిత్ర ఆరంభం
### ప్రకటించిన ప్రధాని మోదీ

అహ్మదాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): నమస్తే ట్రంప్.. నినాదం మొతేరా స్టేడియం మారుమోగింది. నమస్తే ట్రంప్ అంటూ కిక్కిరిసిన స్టేడియంలో ప్రధాని మోదీ నినాదాలు చేశారు. ఆ తర్వాత మోదీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నేల గుజరాత్‌ది. కానీ జోష్ మాత్రం ఇండియాదన్నారు. ఈ ఉత్సాహం ఆకాశం అంతా దద్దరిల్లుతోందన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి స్టేడియం వరకు.. భారతీయ సాంప్రదాయ నృత్యాలు మారుమోగా యన్నారు. మొతెరా స్టేడియంలో కొత్త చరిత్ర ఆరంభమైందన్నారు. చరిత్ర రిపీటైందని మోదీ అన్నారు. అయిదు నెలల క్రితం అమెరికాలో హౌడీ మోదీ టూర్ చేశానని, ఇప్పుడు నా స్నేహితుడు ట్రంప్.. నమస్తే ట్రంప్ ఈవెంట్‌లో భాగంగా ఇండియా వచ్చారన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యం మిమ్ముల్ని స్వాగతిస్తోందన్నారు. నమస్తే అనే పదం భారతీయ మూలాలకు చెందినదని, ఇది సంస్కృత భాషకు చెందిన పదమని, ఆ పదంతో మనిషిని గౌరవించ డమే కాదు, ఆ మనిషిలోని ఔనత్యాన్ని కూడా చూస్తామన్నారు. ఇండియా, అమెరికా బంధం.. కేవలం ఓ భాగస్వామ్యమే కాదు అని, ఇది మరింత సన్నితమైన స్నేహంగా మారిందన్నారు. అమెరికాలో స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ ఉందని, ఇండియాలో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఉందన్నారు. అంతకముందు హౌజ్‌ఫుల్‌గా నిండిన స్టేడియంలో జాతీయ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా మోదీ, ట్రంప్ ఆత్మీయ ఆలింగనం చేసుకు న్నారు. జాతీయ గీతం ఆలపించిన అనం తరం.. భారత్ మాతాకీ జై, నమస్తే ట్రంప్ అంటూ ప్రధాని మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ.. ట్రంప్ నేతృత్వంలో ఇరు దేశాల బంధం మరింత బలపడుతుం దన్నారు. ఇరు దేశాల మధ్య ఇది కొత్త అధ్యాయానికి నాంది అని వ్యాఖ్యానించారు. నమస్తే ట్రంప్ అంటే హౌడీ మోదీకి కొనసాగింపు అని తెలిపారు. మొతెరా స్టేడియం నవచరిత్రకు వేదికగా నిలుస్తోందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతోంది అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొతేరాలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. లక్షా 10 వేల కెపాసిటీ ఉన్న స్టేడియం మొత్తం జనంతో కిక్కిరిసింది. స్టేడియం వేదికపై భారతీయ విశిష్టతను తెలియజెప్పేలా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఇరు దేశాధినేతలు సభికు లకు అభివాదం చేశారు. అనంతరం భారత్, అమెరికా జాతీయ గీతాలను ఆలపి ంచారు. ప్రధాని నరేంద్ర మోదీ 'నమస్తే ట్రంప్' కార్య క్రమాన్ని ప్రారంభించారు. నమస్తే ట్రంప్ అంటూ సభికులతో పలికిం చారు. భారత్–అమెరికా సంబంధాలు వర్ధిల్లాలి అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మొతేరా స్టేడియం ప్రపంచంలోనే పెద్దదిగా పేరుగాంచింది.

### స్వైన్‌ఫ్లూతో గర్భిణి మృతి
### ఆపరేషన్‌తో బిడ్డను రక్షించిన వైద్యులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): గాంధీ ఆస్పత్రిలో స్వైన్ ఫ్లూతో ఓ గర్భిణి దుర్మరణం చెందింది. ఆమెకు వైద్యులు చికిత్స చేస్తున్నప్పుడు గుండె పోటు రావడంతో గర్భిణి చనిపోయిందని వైద్యులు వెల్లడించారు. ఆమె చనిపోగానే వెంటనే ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. బిడ్డ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కరీంనగర్‌కు చెందని షహనాజ్‌కు స్వైన్ ఫ్లూ వ్యాధి సోకడంతో వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆస్పత్రి ఐసియులో ఆమె చికిత్స పొందుతుండగా గుండె పోటు రావడంతో చనిపోయారు. మహిళ మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింపోయింది.




అహ్మదాబాద్ మొతెరా స్టేడియంలో అధ్యక్షుడు ట్రంప్,మెలెనియా ట్రంప్లతో ప్రధాని మోదీ కరచాలనం

